అధ్యాయం – 11

# బీమా ప్రతిపాదన దశలో పత్రములు

బీమా ప్రతిపాదన పత్రం: బీమా పాలసీ అనేది బీమా సంస్థ మరియు పాలసీదారునికి మధ్య కుదిరే ఓ చట్టబద్ధమైన ఒప్పందం. ఇతర ఒప్పందాలలో మాదిరిగానే ఇందులో కూడా ప్రతిపాదన, దానికి ఆమోదం అనే అంశాలు ఉంటాయి. ప్రతిపాదన పత్రంలో పేర్కొన్న అన్ని విషయాలకూ ఇరు పక్షాలు కట్టుబడి ఉండాలి.

విషయ వివరణ పత్రం (Prospectus), బీమా ప్రతిపాదన (Agreement), ఏజెంట్ నివేదిక (Agents Confidential Report), వైద్య పరీక్షకుడి నివేదిక (Medical Report), నైతిక ప్రమాద నివేదిక (Moral Hazard Report), వయస్సు నిర్ధారణ (Age Proof), యాంటీ మనీ లాండరింగ్ (AML), KYC (Know Your Customer), స్వేచ్ఛా పరిశీలన కాలం (Free Look in Period) అనేవి బీమా ప్రతిపాదన దశలో ముఖ్యమైన అంశాలు.

Standard Age Proofs: School/College Certificate, Birth Certificate, Passport, Service Register, Employer ID, Service Register, etc.
Non-Standard Age Proofs: PAN Card, Driving License, Aadhar Card, Voter ID, Ration Card, Self Declaration, etc.
KYC: Photo, Residence Proof, Identity Proof, Income Proof.

01. _____ కాలం సందర్భంగా, పాలసీదారు ఓ పాలసీని కొని, ఆయన/ఆమె దానిని తిరిగి ఇచ్చి, సొమ్మును తిరిగి పొందవచ్చు.
- A) ఉచిత విశ్లేషణ
- B) స్వేచ్ఛా పరిశీలన
- C) రద్దు
- D) ఉచిత ప్రయత్నం — B

02. క్రింది వాటిలో ప్రామాణిక వయసు నిర్ధారణ (standard Age Proof) సాక్ష్యానికి ఉద్దహరణగా దేనిని చెప్పవచ్చు ?
- A) రేషన్ కార్డు
- B) జాతక చక్రం
- C) పాస్ పోర్ట్
- D) గ్రామ పంచాయతీ ధృవ పత్రం — C

03. క్రింది వాటిలో దేనిని నైతిక అపాయంగా చెప్పవచ్చు ?
- A) బీమా కొనుగోలు తరువాత పెరిగిన రిస్క్ ప్రవర్తన
- B) బీమా కొనుగోలుకు ముందు పెరిగిన రిస్క్ ప్రవర్తన
- C) బీమా కొనుగోలు తరువాత తగ్గిన రిస్క్ ప్రవర్తన
- D) బీమా చేసిన తరువాత నేరపూరిత చర్యల్లో పాలుపంచుకోవడం — A

04. వైద్య పరిరక్షకుడి నివేదికలో క్రింద ఉన్న ఏయే అంశాలను పరిశీలిస్తారు ?
- A) ప్రతిపాదకుడి భావోద్వేగ ప్రవర్తన
- B) ఎత్తు, బరువు, రక్తపోటు
- C) సామాజిక హోదా
- D) నిజాయితీ — B

05. _______ అనేది ఉత్పత్తి గురించిన వివరాలను అందించడం కోసం బీమా కంపెనీలు ఉపయోగిస్తున్న ఓ అధికారిక చట్టబద్ధ దస్తావేజు.
- A) ప్రతిపాదన పత్రం (Proposal Form)
- B) ప్రతిపాదన కోట్ (Proposal Quote)
- C) సమాచార డాకెట్ (Information Docket)
- D) వివరణల పత్రం (Prospectus) — D

06. ప్రతిపాదనను తయారు చేయడానికి ఉపయోగించే దరఖాస్తు దస్తావేజును సాధారణంగా ______ అని అంటారు ?
- A) దరఖాస్తు పత్రం (Application Form)
- B) ప్రతిపాదన పత్రం (Proposal Form)
- C) రిజిస్ట్రేషన్ పత్రం (Registration Form)
- D) చందా పత్రం (Subscription Form) — B

07. క్రింద ఇచ్చిన వయసు నిర్ధారణ సాక్ష్యాలలో, బీమా కంపెనీలు ప్రామాణికేతర మైనవిగా వర్గీకరించిన ఒక దానిని గుర్తించండి.

A) పాఠశాల ధ్రువపత్రం

B) రక్షణ సిబ్బంది విషయంలో గుర్తింపు కార్డు

C) రేషన్ కార్డు

D) బాప్టిజం ధృవపత్రం C

08. మనీ లాండరింగ్ అనేది చట్ట బద్ధంగా సంపాదించినట్టుగా చూపే విధంగా డబ్బును ________ మూలాలను దాచిపెట్టి, ఆర్థిక వ్యవస్థ లోకి ________ డబ్బును తీసుకుని వచ్చే ప్రక్రియ.

A) అక్రమం, అక్రమం

B) చట్టబద్ధం, చట్టబద్ధం

C) అక్రమం, చట్టబద్ధం

D) చట్టబద్ధం, అక్రమం A

09. పాలసీతో పాలసీదారు సంతృప్తి చెందని పక్షంలో, ఆయన / ఆమె స్వేచ్ఛా పరిశీలన కాలంలోపు తిరిగి ఇచ్చేయవచ్చు. అది పాలసీని స్వీకరించిన _________ రోజుల లోపు.

A) 60 రోజులు

B) 45 రోజులు

C) 30 రోజులు

D) 15 రోజులు D

10. స్వేచ్ఛా పరిశీలన కాలం సందర్భంగా పాలసీదారు తిరిగిచ్చిన పాలసీకి సంబంధించి క్రింది ప్రకటనలో ఏది సరైనది ?

A) బీమా కంపెనీ ప్రీమియంలో 100% శాతాన్ని తిరిగి ఇస్తుంది

B) బీమా కంపెనీ ప్రీమియంలో 50% శాతాన్ని తిరిగి ఇస్తుంది

C) బీమా రక్షణ కోసం సముచిత రిస్క్ ప్రీమియం, వైద్య పరీక్షల కోసం బీమా సంస్థ పెట్టిన ఖర్చు, స్టాంప్ డ్యూటీ ఖర్చులు సర్దుబాటు చేసిన తరువాత ప్రీమియం రీఫండ్ చేయబడుతుంది.

D) బీమా కంపనీ ప్రీమియం మొత్తాన్ని పోగొట్టుకుంటుంది. C

11. క్రింది వాటిలో చెల్లుబాటు కాని చిరునామా రుజువు ఏది ?

A) పాన్ కార్డు

B) వోటర్ ఐ.డి. కార్డ్

C) బ్యాంక్ పాస్ బుక్

D) డ్రైవింగ్ లైసెన్స్ A